# సాగుకు స్వర్ణయుగం

## తెలంగాణ బడ్జెట్‌పై ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ డా.దోరెపల్లి శ్వేత ప్రశంసలు

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 06, కెరటం న్యూస్

ఒకప్పుడు సంక్షోభంలో కూరుకుని అల్లాడిన తెలంగాణ వ్యవసాయానికి తిరిగి జవజీవాలను అందించడంలో, నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడే రైతుల్లో తిరిగి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైందని ఏఎంసీ చైర్‌పర్సన్ దోరెపల్లి డా.శ్వేత అన్నారు. 2023-24కుగాను రూ.2,90,396 కోట్లతో బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రతిపాదించిన బడ్జెట్‌పై ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధానంగా వ్యవసాయ శాఖకు రూ.26,831 కోట్లు కేటాయించడం గర్వకారణమన్నారు. ఇందులో రుణమాఫీ పథకానికి రూ.6385 కోట్లు, రైతుబంధుకు రూ.15,075 కోట్లు, రైతు బీమాకు రూ.1,589 కోట్లు, ఆయిల్‌పామ్ సాగుకు రూ.వెయ్యి కోట్లు కేటాయించి సాగుకు పెద్దపీట వేశారని అన్నారు. ఫలితంగా వ్యవసాయ రంగానికి అనుసంధానంగా ఉన్న రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్లు కూడా అభివృద్ధి జరిగే వీలు కలిగిందని శ్వేత అభిప్రాయపడ్డారు.

**కేంద్ర బడ్జెట్‌లో కోతలు, తెలంగాణ బడ్జెట్‌లో భారీ కేటాయింపులు**

సరిగ్గా వారం రోజుల కిందట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.45.03లక్షల కోట్ల బడ్జెట్‌లో కీలక రంగాలైన వ్యవసాయం, ఉపాధిహామీ, ఎరువులు, గ్రామీణాభివృద్ధి, ధాన్యం సేకరణ, కనీస మద్దతు ధరలు, సీసీఐ,, తదితర వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీగా కోత విధిస్తే 2023-24కుగాను రూ.2,90,396 కోట్లతో సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేశారని ఖమ్మం ఏఎంసీ చైర్‌పర్సన్ డా.దోరెపల్లి శ్వేత అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం రైతు పక్షపాతిగా, అన్నదాతల



సంక్షేమవే ధ్యేయంగా దేశంలోనే మరే రాష్ట్రం సాధించని విధంగా అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ ముందుకు సాగుతోందన్నారు. తాజాగా ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌లో కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. వ్యవసాయ రంగానికి రూ. 26,831 కోట్లు, నీటి పారుదల రంగం రూ. 26,885 కోట్లు, విద్యుత్ రంగానికి రూ. 12,727 కోట్లు, రుణమాఫీ పథకానికి రూ. 6,385 కోట్లు, రైతుబంధు పథకానికి రూ. 15,075 కోట్లు, రైతుబీమా పథకానికి రూ. 1589 కోట్లు, ఆసరా పెన్షన్ల కోసం రూ. 12 వేల కోట్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కోసం రూ. 3,210 కోట్లు, దళితబంధు కోసం రూ. 17,700 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ. 6,229 కోట్లు, ఆయిల్ ఫామ్‌కు రూ. 1000 కోట్లు, అటవీ శాఖ కోసం రూ. 1,471 కోట్లు, హరితహారం పథకానికి రూ. 1471 కోట్లు, పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమానికి రూ. 4,834 కోట్లు కేటాయించి సంక్షేమంలో తమదే అగ్రస్థానమని నిరూపించారని అన్నారు.

**కీలక రంగాలకు అధిక ప్రాధాన్యతనిచ్చిన తెలంగాణ ప్రభుత్వం..**

తెలంగాణ ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు అప్పటి ప్రభుత్వాలు రూ.7994 కోట్ల నిధులు ఖర్చు చేశాయని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2023 జనవరి నాటికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం రూ.1,91,612 కోట్లు వెచ్చించిందని చెప్పారు. అంటే 20 రెట్లు నిధులు అధికంగా ఖర్చుచేసిందన్నారు. దేశ వ్యవసాయ వృద్ధిరేటు 4 శాతం కాగా, తెలంగాణలో అది 7.4 శాతంగా ఉందని చెప్పారు. 2014-15లో రాష్ట్రంలో మొత్తం పంటసాగు విస్తీర్ణం 131.33 లక్షల ఎకరాలు ఉండగా, ప్రభుత్వం తీసుకున్న వ్యవసాయ అభివృద్ధి చర్యల వల్ల సాగు విస్తీర్ణం 2020-21 నాటికి 215.37 లక్షల ఎకరాలకు చేరిందన్నారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి 3 రెట్లు పెరిగిందని చెప్పారు. 2014-15లో 68.17 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2021-22లో 2కోట్ల 2 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుందన్నారు.

**వ్యవసాయ అనుబంధ రంగాలకు కోతలు విధించిన కేంద్ర ప్రభుత్వం..**

సోమవారం నాటి తెలంగాణ బడ్జెట్‌లో సాగుకు పెద్దపీట వేయగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో మొత్తం కీలక రంగాలకు కోతలు విధించారని అన్నారు. ప్రధానంగా ఆహార సబ్సిడీకి సంబంధించి రూ.89,844 కోట్లు కోత విధించారని అన్నారు. ఆహార పౌర సరఫరాకు రూ.89,790కోట్ల మేర కోత విధించారని అన్నారు. ఎరువుల విషయంలోనూ రూ.50,120కోట్ల మేర సబ్సిడీ కోత విధించారని అన్నారు. ధాన్యం సేకరణ విషయంలో రూ.17,490కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగమైన ఉపాధి హామీ పథకానికి ఏకంగా రూ.29,400కోట్లు కోత విధించి, గ్రామీణాభివృద్ధి, పీఎం పోషణ్, పీఎం కిసాన్ యోజన లాంటి పథకాలకు కూడా కేంద్రం కోత విధించిందని విమర్శించారు.

## విద్యారంగానికి

# సరిపోని కేటాయింపులు

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు సంతృప్తికరంగా లేవని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ అభిప్రాయపడుతుంది. అంకెలు గా చూస్తే (2022-23లో 16043 కోట్లకు గాను ఈ సంవత్సరం 19093 కోట్లు) రూ 3000 కోట్లు అదనంగా కెటాయించారు కానీ శాతంగా చూస్తే 6.57శాతం గత సంవత్సరానికి మించలేదు. గత బడ్జెట్ లను పరిశీలించినపుడు కెటాయించిన మొత్తం ఖర్చు చేయటం లేదు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయటానికి ఈ కెటాయింపులు ఏమాత్రం సరిపోవు. ఇంగ్లీషు మీడియం కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులు, మౌలిక వసతుల కల్పన కోసం కెటాయింపులు లేవు. మన ఊరు – మన బడి పథకాన్ని గత బడ్జెట్ లో ప్రకటించారు. గత సంవత్సరం 3497.62 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి ఇప్పటివరకు 10% కూడా విడుదల చేయలేదు. కేవలం 684 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తి అయ్యాయి. ఈ సంవత్సరం పథకం అమలుకు అవసరమైన నిధులు కెటాయించాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రస్తావన లేదు. నూతన జిల్లాలకు డిఈఓలు, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టుల కెటాయింపు గురించి ప్రస్తావన లేదు. కేవలం 1000 గురుకులాల ద్వారా ఐదున్నర లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తే సరిపోదు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే 20 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలంటే బడ్జెట్ లో కనీసం 20శాతం విద్యకు కెటాయించాలని టిఎస్ యుటిఎఫ్ కోరుతున్నది. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనడాన్ని ఆహ్వానిస్తున్నాం. విధి విధానాలను, చందా ఎంతనేది ఉద్యోగ సంఘాలతో చర్చించిన తర్వాతే నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాము. ఎయిడెడ్, మోడల్ స్కూల్, గురుకులాలు, కెజిబివి తదితర ఉద్యోగులందరినీ ఆరోగ్య పథకంలో చేర్చాలని కోరుతున్నాము. గత ఆరు నెలలుగా ఉద్యోగుల బకాయిలు, జిపిఎఫ్, సప్లిమెంటరీ బిల్లులు చెల్లించటం లేదు. వీటికి సంబంధించిన ప్రస్తావన బడ్జెట్ ప్రసంగంలో లేదు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపే ఉద్యోగుల బకాయిలు అన్నింటినీ క్లియర్ చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, పారుపల్లి.నాగేశ్వరరావు కోరారు.

## ప్రతి గడపా తడతాం

# ప్రతి సమస్య తెలుసుకుంటాం

ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్

హాత్ సే హాత్ యాత్రలో భాగంగా ప్రతి ఇంటిని ప్రతి గడపను తడతామని ప్రతి సమస్యను తెలుసుకుంటామని జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్ లు అన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, టీ పీ సీసీ, సీ ఎల్పీ సూచన మేరకు సోమవారం ఖమ్మం నియోజకవర్గం లో 9 వ డివిజన్ లో హాత్ సే హాత్ యాత్ర ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి కాంగ్రెస్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్ లు 2వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు,8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,5వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన భారతీ చంద్రం, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, వడ్డే నారాయణ, మలోత్ రాందాస్ నాయక్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఖమ్మం మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ బెగ్, బీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ, దేవత్ దివ్య శంకర్ నాయక్, భీమా రెడ్డి రమేష్, షేక్ రజ్జ, బండి నాగేశ్వరరావు, వెనిగండ్ల సత్యనారాయణ, దొడ్డ ప్రవీణ్,వెచ్చ చలపతి రావు, గద్దం వెంకటయ్య, పర్వత శ్రీను, సుకారపు వెంకటేశ్వర్లు,మామిడ్డాల పుల్లయ్య, వీరయ్య గౌడ్, దారమల్ల భాస్కర్, దాసరి పూర్ణచంద్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి,జిరిపోతుల అంజిని, బచ్చలి కూర నాగరాజు కుమార్, బోయిన వేణు, గద్దికొప్పుల ఆనంద రావు, సామినేని ముత్తయ్య, గజ్జెలి వెంకన్న, గదారి బాబు, గంగరాజు, ముజహిద్, కిలారు వెంకటరమణ, షేక్ ఇబ్రహీం,కిలారు అనిల్,గోపి, ఖాదర్, రియాజ్, నిఖిల్, షేక్ జహీర్, పెరం యశ్వంత్ వర్ధన్, నాని,రఘునాథ పాలెం మండల నాయకులు భూక్యా బాలాజీ, సర్పంచ్ బాతుల రమణ సుధాకర్ యాదవ్,కొంటేముక్కుల నాగేశ్వరరావు, జోనాబాయిన పాపయ్య, ఆలస్యం సూరయ్య, లక్పతి, భూక్యా వెంకన్న, మాధం శెట్టి హనుమంతరావు, తావుర్య నాయక్, బానోత్ మోహన్, గుగులోత్ అనిల్,అనిల్, షారుక్, మాలోత్ శంకర్ నాయక్, తేజావాత్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో

# నేడు పాలాభిషేకం

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఎన్నో ఏండ్లుగా పరిష్కారానికి నోచుకోని జర్నలిస్టుల కల నెరవేర్చిన సీఎం కేసీఆర్ కు, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు, ఖమ్మం జర్నలిస్టుల పక్షాన వెన్ను దన్నుగా నిలిచిన మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఖమ్మం జిల్లా జర్నలిస్టుల పక్షాన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే-టీజేఎఫ్) ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేస్తూ నేటి(మంగళవారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం ప్రెస్ క్లబ్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం ఉంటుందని, ఖమ్మం టౌన్‌లో ఉన్న జర్నలిస్టులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాల సమస్య కు పరిష్కారం చూపుతూ ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టడం జర్నలిస్టు లోకం మరువలేనిదని అన్నారు. ఇటువంటి శుభ సమయాన కృతజ్ఞతలు తెలియజేసేందుకు జిల్లా యూనియన్, ఖమ్మం నగర కమిటీలు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా, ఖమ్మం నగర కమిటీ లు, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఇతర అనుబంధ సంఘాల జర్నలిస్టు మిత్రులు అందరూ తప్పకుండా నేటి ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరుకావాలని ఆకుతోట ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమాజానికి మంత్రి పువ్వాడ చేసిన సాయం ఎన్నటికీ మరువలేనిదన్నారు. తాను చెప్పిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. పాలాభిషేకం కార్యక్రమానికి జర్నలిస్టులు తరలిరావాలని అన్నారు.